విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 04, జనవరి 2023

చల్లా కుటుంబ గౌరవమే ముఖ్యం

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్ర రాజకీయాలలోనే తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి గౌరవానికి గాని,ఆయన కుటుంబ సభ్యుల గౌరవానికి గాని భంగం కలిగించే వారు ఎలాంటి వారైనా ఉపేక్షించేది లేదు అని చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు, వైసీపీ యువ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యా లయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూమూడుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి శాసన మండలి సభ్యుడుగా ప్రజలకు సేవ చేసిన స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి నేడు మన మధ్య లేకపోయినా ఆయనకు గాని ఆయన కుటుంబ సభ్యులను గానీ అగౌరపరిస్తే సహించేది లేదని అన్నారు. తన సోదరుడు స్వర్గీయ చల్లా భగీరథ్ రెడ్డి భార్యను తన తండ్రి స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చల్లా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చల్లా కుటుంబ సభ్యులు ఆహ్వానించడం జరిగింది అని అన్నారు. మా కుటుంబ సభ్యులకు దైవంతో సమానమైన చల్లా రామకృష్ణారెడ్డి రెండో వర్ధంతి కార్యక్రమాన్ని, విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని బాధాతప్త హృదయాలతో పూర్తి చేయడం జరిగిందని అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆమె హాజరు కాకపోగా సాయంత్రం కొంతమందితో కలిసి ద్విచక్ర వాహన ర్యాలీతో విజయోత్సవ సభకు వెళ్ళినట్లుగా వెళ్లడం జరిగిందని అన్నారు. అంతేకాక బరువెక్కిన హృదయాలతో బాధలో ఉన్న మాకు మా ఇంటి వద్ద కొంతమంది బాణసంచా కాలుస్తూ చేయడం జరిగిందన్నారు. మా చిన్నాన్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి కలుగజేసుకుని అల్లరి మూకలను ఇంటి వద్ద నుంచి పంపించి వేయడం జరిగిందని అన్నారు. ఇంటి నుండి వెళ్లిన తన సోదరుడు భార్య ముఖ్య మంత్రిని కలవడం జరిగిందని అన్నారు. త్వరలోనే కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. చల్లా కుటుంబం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, కుటుంబాన్ని నమ్ముకున్న అభిమానులకు కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి,ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి మరియు చల్లా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గంలో అతివృష్టి అనావృష్టి వల్ల

నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు రఘురాం మూర్తి, ఎం నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జైకిసాన్ పార్క్ నందు రైతు సంఘం నాయకులు పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఉమ్మడి జిల్లా కర్నూలు ధర్నా చౌక్ దగ్గర నష్టపోయిన పత్తి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు రూ 60 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని రైతులందరూ జయప్రదం చేయాలని కోరారు. కరపత్రం విడుదల చేశారు. ఈసమావేశంలో రైతు సంఘం నాయకులు రాజు, వ్యాకాస నాయకు లు పక్కిరి సాహెబ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి మహానంది, ఏపీ రైతు సంఘం తాలూకా కన్వీనర్ మహమ్మద్, సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, మహిళా సంఘం నాయకురాలు నూర్జహాన్, కెవిపిఎస్ నాయకురాలు రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వకుండా వేధించడం ఎంతవరకు సమంజసం

విశాలాంధ్ర - నంద్యాల : ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా వేధించడం ఎంతవరకు సమంజసమని ఎస్టీయు నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అజాం బేగ్, ప్రధాన కార్యదర్శి మౌలాలి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా బటన్ నొక్కి అమలు చేయడం పట్ల హర్షిస్తున్నామని, ఉద్యోగుల జీతాల విషయంలో మాత్రం ప్రతి నెల అప్పులు తెచ్చి ఇస్తున్నట్లు మరొక ప్రక్క రాష్ట్రములో ఆర్థిక పరిస్థితి గణనీయంగా అభివృద్ధి చెందుచున్నదని చెప్పుచు గత నెలలో 22 వరకు చాలా మందికి నవంబర్ నెల జీతాలు రాలేదని కానీ ఏదో ఒకనెల అనుకొన్నామని, అయితే డిసెంబర్ నెల 3వ తేదీ వచ్చినా రాష్ట్రములో ఎవ్వరికీ జమాకాలేదన్నారు. కొత్త సంవత్సరం, క్రిస్మస్ పండుగ త్వరలో సంక్రాంతి పండుగ ఉండటంతో అందరూ జీతాలకోసం ఎదురు చూస్తున్నారని, జీతాలు ఆలస్యం కావడంతో ఉద్యోగులు ఇంటి అద్దెలు, గృహరుణాలు, పిల్లల చదువుకు సంబంధించిన ఫీజులు, వైద్యఖర్చులకు ఎన్నోఇబ్బందులతో పాటు బాంక్ అధికారుల నుండి వచ్చే ఫోన్ లతో తమ ఆత్మ గౌరవానికి భంగం కలగడమే గాక సకాలంలో రుణాలు చెల్లించకపోవడంతో వారి సిబిల్ స్కోర్ తగ్గి పోయి భవిషత్తులో బాంక్ ద్వారా రుణాలు కోల్పోయే అవకాశం వస్తోందని ఆవేదన చెందుచున్నారు. కనుక ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఎస్టీయు సంఘ పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, నాగేంద్రకుమార్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : నవ సమాజ నిర్మాణానికి సావిత్రిబాయి పూలే

చేసిన సేవలు చిరస్మరణీయమని మండల విద్యాధికారి జిలాన్ భాష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సోమ శేఖర్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు.ముఖ్య అతిథులుగా ఎంఈఓ జిలాని భాష, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వైవిఎస్ నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా ఉత్తమ సేవలందించిన వి జ్యోతి, సుజాత, ప్రభావతి, నాగమ్మ ,లక్ష్మీ సంజీవిని, లీల మాధురి లను సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుల లింగ వివక్షలతో కూడి మూఢ విశ్వాసాలతో ఉన్న నాటి సమాజాన్ని, నవ సమాజం దిశగా తీర్చిదిద్దేందుకు పూలే తన జీవితాన్ని ధారపోశారని తెలిపారు.పూలే జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సంఘసంస్కర్తగా కవియిత్రిగా అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ఎన్నో అవమానాలు ఎదురైనా ధీరశాలిగా ఎదిరించి మహోన్నతురాలుగా ఆమె నిలిచారన్నారు. కార్యక్రమంలో ఏపీ యూఎస్ సంఘం జిల్లా మహిళా కన్వీనర్ మాధవి లత, ఉపాధ్యాయులు నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అవ్వతాతలకు, అక్క చెల్లెమ్మలకు వైఎస్ఆర్ పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : మున్సిపాలిటీ, నంద్యాల మండలంలో నూతనంగా వచ్చిన పింఛన్లను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మా నందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ, నంద్యాల మండలంలోని నూతనంగా మంజూరైన 1050 పింఛన్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. పచ్చ నాయకులు మాత్రం పింఛన్లు పోతున్నాయని తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా విష ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు వారి మాటలు నమ్మవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, తహశీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, వైసీపీ కౌన్సిలర్స్ సర్పంచులు, వార్డు ఇన్చార్జులు వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ లోని 18 వ వార్డు లోని పద్మనాభరావు వీధి, సత్రం వీదులలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల, కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి (వాసు) తో ఇంటింటికి వెళ్లి నవరత్నాల ద్వారా లబ్దిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివని అన్నారు. వైకాపా ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల ద్వారా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల ఫలం అందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్రా రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు డాక్టర్. శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: టిడిపి తోనే అన్ని వర్గాల అభివృద్ధి

సాధ్యమని టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జి నంద్యాల రామేశ్వర రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని తిమ్మనాయనిపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి టిడిపి నాయకులు కార్యకర్త లు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యుత్ బస్సు చార్జీల పెంపుతో పాటు నిత్యవసర ధరలు పెరుగుదలతో సామాన్యులు పేదలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధిని ఆకాంక్షించే టిడిపిని ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు గోపాల్, బాలు ,గిరి ,ఓబులేష్, బాల సుబ్బరాయుడు ,హాజీ భాష, నాగరాజు, సుబ్బరాయుడు ,నన్నే సాహెబ్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

బెన్నీ కాంప్లెక్స్ బాధితులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని నూనెపల్లి ఓవర్ బ్రిడ్జి కింద రోడ్

సైడ్ జీవనం సాగిస్తున్న బాధితులను ఖాళీ చేయాలని మూడవ పట్టణ పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు వచ్చి ఉన్నపలంగా ఖాళీ చేయవలెనని అధికారులు బలవంతం చేయడం దుర్మార్గమైన చర్య అని నంద్యాల పట్టణ సీపీఐ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య పేర్కొన్నారు. గత 40 సంవత్సరాల నుండి జీవనోపాధి చేస్తున్న కుటుంబాలను రోడ్డుపాలు చేయడం తగదన్నారు. అభివృద్ధికి సీపీఐ ఆటంకం కాదు కానీ ప్రత్యాయ మార్గాలు చూపించి అమాకులైన రోడ్డు సైడ్ నివసించే కుటుంబాలను ఆదుకోవాలని బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ సీసీ సతీష్ బాబుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది.

శ్రీశైలం బ్యాక్ వాటర్ నందు చేప పిల్లలు విడుదల

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామ

సమీపంలోని శ్రీశైలం బ్యాక్ వాటర్ నందు 35 లక్షల చేప పిల్లలను మంగళవారం నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఉచితంగా 35లక్షల చేప పిల్లలను విడుదల చేసిందని అన్నారు. మత్స్య రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం ఎన్నో రాయితీలు కల్పిస్తుందని అన్నారు. నిషేధించబడిన అలివిలను ఉపయోగించరాదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి, జడ్పీటీసీ సభ్యురాలు పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పుల్యాల నాగిరెడ్డి, పగిడాల సర్పంచ్ శేషన్న, మత్స్య శాఖ జెడి రాఘవరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ శ్యామలాదేవి, ఏడి పామన్న, ఎఫ్ డి ఓ భరత్ నాయక్, ఎంపీడీవో వెంకటరమణ, ఈ ఓ ఆర్ డి పుల్లయ్య, మత్స్యకారులు, అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై సభలు,ర్యాలీలు నిషేధం

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండలంలో ఇక నుండి రోడ్లు పై సభలు, ర్యాలీలు,మీటింగ్లు జరపకూడదని బేతంచెర్ల సీఐ ప్రియతమ్ రెడ్డి మంగళవారం పత్రికా విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర మున్సిపల్, పంచాయతీరాజ్ రోడ్లపై ఇది వస్తే వర్తిస్తుందని ఆయన అన్నారు. ఎవరైన సభలు,మీటింగ్లు ర్యాలీలు జరపాలనుకునేవారు రోడ్లకు దూరంగా అనుకూలంగా ఉండే ప్రదేశాలను నిర్ణయించుకోవాలని, అందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ర్యాలీలు,సభలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రియతమ్ రెడ్డి హెచ్చరించారు.

ఆవోపా ఆధ్వర్యంలో ఆక్యు పెంచర్ వైద్యశిబిరం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి

ఆలయంలోని కళ్యాణ మండపంనందు ఆవోపా ఆధ్వర్యంలో ఆక్యుపెంచర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ వైద్య శిబిరాన్ని మంగళవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజస్థాన్‌కు చెందిన ఆక్యుపెంచర్ వైద్యులు రేవంత్ చౌదరి ఆధ్వర్యంలో పట్టణంలో 150 మందికి ఆక్యుప్రెజర్ పద్ధతిలో వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రధానంగా మోకాళ్ల , నరాలబలహీనత , కీళ్లనొప్పులు, తదితర సమస్యలకు ఆక్యుప్రెజర్ పద్ధతిలో చికిత్సలు అందించారు. కార్యక్రమంలో ఆవోపా మండల అధ్యక్షులు సుంకురాజేష్ , కార్యదర్శి ఆదవేని రవి, కోశాధికారి వసుపుల సునీల్, ఆర్గనైజర్ కూరపాటి లక్ష్మినారాయణ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బైరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణానికి చెందినటువంటి బిజెపి నాయకులు

గూడూరు శివారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కర్నూలులో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గూడూరు శివారెడ్డి మరియు బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు రవికుమార్ రెడ్డి వారి స్నేహితులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో నల్లమల్ల రవికుమార్, అడ్వకేట్ మధు,రాంబాబునాయుడు, సాయిమహేష్,సురేష్, పాల్గొన్నారు.

పకడ్బందీగా రీ సర్వే పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - రుద్రవరం : రీ సర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని లింగం దిన్నె పొ లిమేరలో జరుగుతున్న ఈ సర్వే పనులను, అలాగే నరసాపురం గ్రామంలోని జగనన్న లేఔట్లను ఆయన పరిశీలించారు. ఈయన వెంట మండల తహసిల్దార్ వెంకట శివ, ఉప తహసిల్దార్ మహబూబ్‌బాషా, ఆర్ఐలు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

టీడీపీ బ్యానర్లు తొలగించడం దారుణం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : 2023 నూతన సంవత్సర సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ బ్యానర్లను మున్సిపల్ అధికారులు తొలగించడం దారుణమని అనంతపూర్ నంద్యాల జిల్లాల ట్రైనర్ మొమిన్ ముస్తఫాలు పేర్కొన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, బుడ్డా, మోమిన్ అహ్మద్ హుసేన్,మొమిన్ ముస్తఫాలు ఉన్న ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు కూడా పట్టణంలో భారీగానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కానీ మున్సిపల్ అధికారులు వైయస్సార్ పార్టీ ఫ్లెక్సీలు అలాగే ఉంచి,టిడిపి ఫ్లెక్సీలు తొలగించడం వివాదాస్పదమైంది. అందుకు స్పందించిన టిడిపి అధికార ప్రతినిధి, అనంతపూర్ నంద్యాల జిల్లాల ట్రైనర్ మొమిన్ ముస్తఫా వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఏ విధంగా తొలగిస్తారని వివరణ కోరగా, అందుకు తగిన సమాధానము కమిషనర్ చెప్పలేకపోవడంతో వాగ్వాదం జరిగింది. ముస్తఫా మాట్లాడుతూ కమీషనర్ బాధ్యతారాహిత్య సమాధానం ఇస్తున్నాడన్నారు. మున్సిపల్ కమిషనర్ వైఎస్సార్సీపీకి కొమ్ము కాస్తున్నాడని, వైసీపీ పార్టీ నాయకులు ఏది చెప్తే కీలుబొమ్మగా వింటున్నాడని, కొంతమంది వైసీపీ నాయకులు కావాలని జోక్యం చేసుకుంటున్నారని, మా జోలికి వస్తే పట్టణంలో ఏ ఒక్క వైఎస్ఆర్సీపీ ఫ్లెక్సీ ఉండదని హెచ్చరించడం జరిగింది. ఈ విషయంలో ఎవరైతే జోక్యం

చేసుకుంటున్నారో, మున్సిపాలిటీలో వారు చేస్తున్న అవినీతి అక్రమాలు బయటపెట్టి వారిని ఆత్మకూరు మున్సిపాలిటీ నుండి తరిమేస్తామని, ప్రజల ముందు మిమ్మల్ని దోషులుగా నిలబెడతామని,మా జోలికి రావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గౌస్ మాలిక్, ఆరో వార్డు టిడిపి ఇన్చార్జ్ మహమ్మద్ ఇలియాస్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు మనోహర్,బూత్‌కన్వీనర్‌జాబివుల్లా,మాలిక్, ఇస్మాయిల్, జాకీర్, ఫయాజ్, షేక్షా, పీలి మహబూబ్, ఖలీలుల్లా తదితరులు పాల్గొన్నారు.

వంతెన త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రిలో ఆర్ అండ్ బి శాఖకు చెందిన ముత్యాలపాడు రోడ్డు విస్తరణలో పనుల్లో భాగంగా స్థానిక పెద్దమ్మకాణం వీధిలోని మసీదు సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలని వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ ఆర్ అండ్‌బి అధికారులను కోరారు. మంగళవారం ఈ వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు తగు సూచనలు చేశారు. త్వరగా వంతెన పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు.పన్నుల్లో నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ ఉన్నారు.

నీచ రాజకీయాలు చేస్తున్న వైకాపా ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని దీన్ని చూసి ఓర్వలేని వైకాపా నాయకులు నీచ రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. మంగళవారం మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో తెదేపా నాయకులు గౌరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసిలాటలో ప్రమాదవశాత్తు తెదేపా కార్యకర్తలు మరణిస్తే వారిపై సానుభూతి చూపించాల్సింది పోయి వారి మరణాన్ని రాజకీయం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. నారా లోకేష్ యువత సంక్షేమం కోసం చేపట్టిన పాదయాత్రకు ఆళ్లగడ్డ తాలూకాలోని యువత భారీ ఎత్తున మద్దతు పలకాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పి టిడిపి పార్టీకి అధికారం వచ్చే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెండేకంటి శంకరయ్య తో పాటు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

అవ్వతాతల ఆనందమే సిఎం ఆశయం

విశాలాంధ్ర - నందికొట్కూరు : అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని మండల వైకాపా నాయకులు ఇప్పల ప్రభాకర్ రెడ్డి,రవీంద్ర నాయుడు అన్నారు. మంగళవారం నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి శేఖర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట మేరకు సిఎం జగనన్న పింఛను రూ.2750 లకు పెంచారన్నారు. ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన దేనని, ఆ ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కు తుందన్నారు. వైకాపా నాయకులు పాపన్న రామలింగ నాయుడు సయ్యద్,సచివాలయంసిబ్బంది, గ్రామవార్డు వాలెంటరీలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని అరుణోదయ యుపి స్కూల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినో త్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనమైన నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, మహబూబ్ బాషా, రజియా, కరుణ, సోని, షబానా తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర- బనగానపల్లె : పార్టీలకు కులాలకు మతాలకతీతంగా జగనన్న

ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నియోజవర్గ పరిశీలకుడు అఫ్జల్ ఖాన్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శివ రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది .వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా 462 నూతన పెన్షన్ దార్లకు ఒక్కొక్కరికి 2750 రూపాయలు పింఛన్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చడం జరిగిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ పార్టీ ఆదరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శశిధర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ కార్యదర్శి గుండం శశి రెడ్డి, మండల అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దీవనమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, వార్డ్ మెంబర్ సురేష్ బాబు, అగ్రికల్చర్ ఏవో సుబ్బారెడ్డి గ్రామ సచివాలయ సిబ్బంది సర్పంచులు, ఎంపీటీసీ,జెడ్పీటీసీలువాలంటరీలువైసిపికార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వైయస్సార్ పింఛన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం పండుగలాగా జరిగింది. గ్రామ సర్పంచ్ తులశమ్మ,ఉప సర్పంచ్ షేక్ మొహమ్మద్ సోహైల్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి అవ్వ తాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు కొత్త పింఛన్ల పైకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు,గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ,మండల కో ఆప్షన్స్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, ఎంపీటీసీ సభ్యులు వార్డు, సభ్యులు,రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ డైరెక్టర్ బాలవిద్య, గ్రామ సచివాలయ సిబ్బంది వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

విశాలాంధ్ర - ఆస్పరి : స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని గర్జించిన నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ఘనత సిపిఐకే దక్కుతుందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ దగ్గర సిపిఐ కార్యాలయం కోసం తీసుకున్న స్థలంలో నూతన పోల్ ను ఏర్పాటు చేసి నాగేంద్రయ్య చేతుల మీదుగా సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో సిపిఐ ఆవిర్భవిం చిందని 98సంవత్సరాలు పూర్తి చేసుకొని బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుంద న్నారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ కమ్యూనిస్టు పార్టీ అండగా నిలబడు తుందన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందు పర్చిన అంశాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు.,కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకుఅమ్మే యడమే దేశభక్తా అని ప్రశ్నించారు. ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు అంజినయ్య, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, హమాలీ సంఘం అధ్యక్షులు హనుమంతు, రామాంజిని, బన్నీ, చిన్న, పెద్దయ్య, బజారి తదితరులు పాల్గొన్నారు.

బాలికలు టైక్వాండో నేర్చుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర - కర్నూలుసిటీ : బాలికలు టైక్వాండో నేర్చుకోవడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. మంగళవారం స్థానిక చిన్న మార్కెట్ వర్మ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లో, గ్రీన్, బ్లూ బెల్టులను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లా డుతూ సమాజములో మహిళలపై జరుగుతున్న దాడులను ఈ క్రీడ ద్వారా ఎంతో సులువుగా ఎదుర్కోవచ్చన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అన్నిరంగంలో మహిళలు రాణించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎస్. జాఫర్ హుస్సేన్. కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, ఉరిమిల,విరేష్ రావు, మధు, ఉదయ్, తిలక్, అఖిల్, సాయి కృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో జరుగుతున్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలో ఉన్నత విద్య కోసం ఏర్పాటు చేసిన యూనివర్సిటీలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సమస్యలు,అవినీతి రాజ్యమేలుతున్న వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు డి.సోమన్న, ఈ.శ్రీరాములు గౌడ్ ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రశ్నిం చారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాల యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ రాయలసీమ యూనివర్సిటీలో వీసీ ఆనందరావు బాధ్యతలు చేపట్టిన తర్వాత రోజురోజుకు సమస్యలు పెరిగి పోతున్నాయన్నారు. విద్యార్థులు, యూనివర్సిటీ అధికారుల మధ్య అంతర్గత సమస్యలు అనేకంగా ఉన్నాయని వాటిని పరిష్కరించడం లేదన్నారు. వీసీ అనుచరులుగా చెలామణి అవుతున్న వారిని మాత్రమే సమస్యలపై చర్చిస్తున్నారని, మిగిలిన అధికారులు, విద్యార్థులు ప్రశ్నిస్తే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారిని ఏదో ఒక కారణంతో వారిని యూనివర్సిటీ నుంచి బయటకు పంపిస్తున్నారని విమర్శించారు. యూనివర్సిటీ లో భోజనం బాగోలేదని, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని, యూనివర్సిటీ భూముల కబ్జాపై, నిధుల దుర్వినియోగం,బీఎడ్,డిగ్రీ కళాశాలలను బెదిరింపులకు గురిచేయడం లాంటి సమస్యలు చాలా ఉన్నాయన్నారు. వాటిని బయటకు రాకుండా వీసీ తన అనుచర గణంతో తొక్కి పెడుతున్నారని, పరీక్షల విభాగం, సీడీసీ, అకడమిక్ విషయంలో చాలా అవకతవకలు జరిగాయని,గతంలో కూడా విద్యార్థులు ఆత్మహత్యయత్నం చేసుకున్నారని ఆరోపించారు. అమ్మాయిలు అయితే ఎవరికి చెప్పుకోవాలో తెలియక లోలోపలే కుమిలిపోతున్నారని,అడిగిన వారిపై వారి తల్లిదండ్రులకు పిలిచి లేనిపోనివి చెప్పి ఇళ్లకు పంపించివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వీటన్నింటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపాలని లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకుని ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ విజయేంద్ర, షాభీర్ బాషా, రంగస్వామి, శరత్ కుమార్, థామస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముని,మల్లి,దస్తగిరి,నగర అధ్యక్ష,కార్యదర్శులువెంకటేష్,మునిస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- పత్తికొండ : రాష్ట్రోపాధ్యాయ సంఘం 2023 డైరీ, మరియు

క్యాలెండర్లను మంగళవారం ఆర్డిఓ మోహన్ దాస్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులలో జ్ఞానం, సత్ప్రవర్తన, సామర్థ్యం నేర్పించడానికి కృషి చేయాలని, భావి భారత పౌరులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు తమ హక్కుల కోసం పోరాడటమే కాకుండా, వృత్తిపరమైన బాధ్యతను కూడా మరచిపోకూడదని సూచించారు. ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ,మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీలో సిబ్బంది కొరత తీర్చాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో సిబ్బంది కొరత తీర్చాలంటూ మంగళ వారం వైసీపీ జిల్లా కమిటీ సభ్యులు బొగ్గుల తిక్కన్న, ప్రజాసంఘాల నాయ కులు పరమేష్, లక్ష్మన్నలు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు సుమారు 18 వేల మంది ఖాతాదారులు ఉన్నారని, ప్రతి రోజూ 300మంది ఖాతాదారులకు పైగా లావాదేవీలు జరుపుతున్నారని తెలి పారు. ఇంతమంది ఖాతాదారులకు సేవలు అందించడం బ్యాంకు సిబ్బందికి కష్టంగా మారిందన్నారు. కావున అధికారులు స్పందించి ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా బ్యాంకులో సిబ్బంది కొరత తీర్చాలని, బ్యాంకు బ్రాంచ్‌లో ఏటిఎమ్ సెంటర్ ను ఏర్పాటు చేసి, నైట్ వాచ్‌మెన్ ను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

శనగ పంటలో బూడిద తెగుళ్లు

విశాలాంధ్ర - ఆస్పరి : పప్పు శనగ పంటలో బూడిద తెగుళ్ల వ్యాపించడం

వలన రైతులు ఆందోళన చెందవద్దని పంటల సాగులో జాగ్రత్తలు తీసు కుంటే సరిపోతుందని ఆలూరు ఏడీఏ సునీత తెలిపారు.మంగళవారం ఆస్పరి గ్రామ రైతుల పప్పు శనగ పంట పొలాలను ఆలూరు వ్యవసాయ శాఖ ఏడిఏ సునీత, మండల వ్యవసాయ అధికారి మునెమ్మ లు పరిశీలి ంచారు. ఈ సందర్భంగా శనగ పంట రైతులతో మాట్లాడుతూ శనగ పంటలో బూజు తెగుళ్ల నివారణకు కార్బెండజిమ్ 1 గ్రాం/లీటరుకు పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించారు. వ్యవసాయ అధికార సలహాలు సూచనలు పాటించి, మంచి దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం స్థానిక కోరమండల్, ఎరువులు దుకాణాలను తనిఖీ చేపట్టారు. ఎరువుల దుకాణాల యజమానులు సక్రమంగా వ్యాపారం చేసుకోవాలనీ, రైతులను మోసం చేయడం, అధిక రేటు సరుకులను అమ్మడం చేయకూడదనీ, అలా చేస్తే చర్యలకు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వీఏఏ అనిల్ కుమార్ విహెచ్ ఏ జ్యోతిర్మయి, వాలంటీరీలు, రైతులు పాల్గొన్నారు.

ఆదిమూలపు థెరిసమ్మ సంస్మరణ సభ

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కర్నూలు నగరంలో ఏ.క్యాంపు నందు జార్జి

విద్యాసంస్థల అధినేత్రి ఆదిమూలపు థెరిసమ్మ సంస్కరణ సభ మంగళ వారం కళాశాలలో నిర్వహించారు. ఈ సంస్కరణ సభకు పలువురు రాజకీయ ప్రముఖులు మరియు రాష్ట్ర పురపాల శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫార్మసీ కళాశాల యందు నిర్వహించిన థెరిసమ్మ సంస్కరణ సభకు పూర్వ విద్యార్థులు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె జీవిత చరిత్ర గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు శాసనసభ్యులు హాఫీస్ ఖాన్, నంది కొట్కూరు శాసనసభ్యులు శాసనసభ్యులు చెన్నకేశవరెడ్డి, మాజీ శాసన సభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి, రాయలసీమ యూనివర్సిటీ వీసీ ఆనందరావు, విద్యా సంస్థల అధినేత పుల్లయ్య, కెవి.సుబ్బారెడ్డి, విద్యార్థి విద్యార్థులు కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

82నూతన పెన్షన్‌లు మంజూరు

విశాలాంధ్ర - హొలహర్వి : నూతన పెన్షన్లు మంజూరు ఎంపీడీఓ ఆంటోనీ, మండల పరిధిలో ఉన్న 15 గ్రామపంచాయతీ 82 నూతన పెన్షన్లు మంజూరైనట్లు మండలాభివృద్ధి అధికారి ఆంటోనీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలకు సారీ నిరుపేదులైన వారికి వృద్ధ వితంతు వికలాంగుల పెన్షన్లు ప్రతి ఒక్కరికి అందేటట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 2750 మంజూరైనట్లు మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మండల పరిధిలోని రాళ్ళదొడ్డి గ్రామ సమీపంలో తారోడ్డు వేసే మిషన్ కు సోమవారం రాత్రి సుమారు 10 గం,ల సమయంలో బైకు ఢీ కొని మృతి చెందాడు.వివరాలు లోకి వెళితే కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు మేరకు మృతి చెందిన యువకుడు ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి చెందిన కురువ బుడ్డమల్లయ్య, శంకరమ్మ ల దంపతుల కుమారుడు కురువ ప్రతాప్ 26 సం,లు, ఏపీ 21 కెఏకె 9816 అను ద్విచక్ర వాహనంపై తన మామను గాజులదిన్నె గ్రామం లో ఇంటి దగ్గర వదలి తిరుగు ప్రయాణంలో సిరాళ్ళదొడ్డి గ్రామం దాటిన తరువాత ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిపారు.మృతుడు కురువ ప్రతాప్ కు భార్య కురువ సరస్వతి,6సం ల కూతురు గీత ,5 సం, ల కుమారుడు లోకేష్ ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతదేహాని పంచనామా నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ దుర్ఘటన పై గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కండి

విశాలాంధ్ర - కర్నూలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరే కిస్తూ ప్రభుత్వలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునియప్ప పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యా లయంలోని ఏఐటీయూసీ నగర కౌన్సిల్ సమావేశం స్థానిక ఏఐటీయూసీజిల్లా కార్యాలయంలోని నగర అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశ ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించడంలోని విఫలమైందన్నారు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా విభజించి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని వారి విమర్శించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో సంపదను ఆ దాని అంబానీ కి దార దత్తంచేశారని దేశాన్ని సర్వనాశనం చేశారని అన్నారు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మిక సమ స్యలు అసంఘటిత కార్మికులహక్కులను భద్రత తయంత్ర అంశాలలో నిర్లక్ష్యం వహిస్తు న్నారని కేంద్ర ప్రభుత్వ విధాలపై సమశీల పోరాటాలకు కార్మిక సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.ఆటో వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డిసి రహిమాన్, డిప్యూటీ సెక్రెటరీ కృష్ణారెడ్డి, ఆటో వర్కర్స్ నాయకులు రాము జయరాంరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగరాజ్,గణేష్,భవన నిర్మాణ కార్మికులు నల్లన్న,యిర్మియ,రేణుక, మహమ్మద్, హమాలి వర్కర్స్‌వెంకటేష్, హనుమన్న మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, నాయకులు రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మనసా శతకం పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర- పత్తికొండ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం కవి జెండా మాన్ ఇస్మాయిల్ రచించిన మనసా శతకం పుస్తక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే,కవిజెండామాన్ ఇస్మాయిల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ, జనప్రియ కవి ఏలూరు యంగన్న, మండల విద్యాధికారి మస్తాన్ వలి మాట్లాడు తూ సామాజిక చైతన్యం కాంక్షించేది సాహిత్యం అని, అసమానతల అంతం కోసం, నైతిక విలువల సాధన కోసం రచనలు చేసేవారు నిజమైన కవులు అన్నారు. అలాంటి వాస్తవికత దృష్టితో రచనలు చేసిన గొప్ప కవి, పత్తికొండ సాహిత్య శిఖరం జెండా మాన్ ఇస్మా యిల్ అని కొనియాడారు.ఇస్మాయిల్ కుటుంబసభ్యులు వక్తలను, ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తెలుగు పండితులు రాజా జయ చంద్ర అధ్యక్షతన జరిగిన మహతి సాహితీ సంస్థ అధ్యక్షులు ఎల్లారెడ్డి, కవి సవ్వప్పవీరన్న,అరసం జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రావు,ఇస్మాయిల్‌కుటుంబసభ్యులు,పాఠశాలఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సన్మానం

విశాలాంధ్ర - మద్దికెర : రాష్ట్రస్థాయిలో ఖోఖో పోటీలలో పాల్గొని వచ్చిన విద్యార్థినులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. మంగళ వారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల యందు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా సీపీఐ మాజీ మండల కార్యదర్శి డాక్టర్ పి.వలీసాహెబ్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రస్థాయిలో కో కో పోటీలలో ఆడిన శిరీష,సుజాత విద్యార్థినులకు ఘనంగా సన్మానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేనప్ప, ఏఐ ఎస్ఎఫ్ మండల కార్యదర్శిశ్రీకాంత్,అధ్యక్షులు అరుణ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని తహశీల్దార్

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణ పతకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మండలంలోని నారాయణపురం గ్రామంలో మొదటి విడతలోనే భూ రీ సర్వే పూర్తి అవడంతో తహశీల్దార్ అధ్యక్ష తన ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లో స్వయంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీపీ, జడ్పీటిసి సభ్యులను కార్యక్రమానికి ఆహ్వానించకుండా నియంత వైఖరితో తహశీల్దార్ ప్రోటో కాల్ బేకతార్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు,నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదంటే గ్రామాల్లో ప్రజాప్రతి నిధులతో కలిసి అధికారులు ఏ విధంగా పనిచేస్తారన్నది కార్యక్రమాన్ని చూస్తే అర్థమవుతుంది. ఇటు వంటి సంఘటనలు మరెన్నో తలెత్తి ఉన్నాయని తెలిసినవి కొన్ని అయితే తెలియనివి మరెన్నో ఉన్నాయని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. అధికా రులు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చెప్పినప్పటికీ తహశీల్దార్ వైఖరి మారాడంలేదని చెప్పవచ్చు. ఇటువంటి తహశీల్దార్ పై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు ఏమి తీసుకుంటారో వేచి చూడాల్సిందే. అట్టడుగు వర్గాల వారు ప్రజాప్రతినిధిగా ఉంటే లెక్క లేదా రిజర్వేషన్ లో భాగంగా అట్టడుగు వర్గాలకు చెందిన ఎంపీపీ,జడ్పీటిసి సభ్యులుగా ఎన్నిక చేసుకోవడం జరిగింది. అట్టడుగు వర్గాలైనందున ఏ కార్యక్రమం చేపట్టిన నిర్లక్ష్య వైఖరితో తోసి పుచ్చడం జర మామూలయింది. బీసీ, ఎస్సీలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని అధికార పార్టీ బల్లగుద్ది ముక్తకంఠంతో బహిరంగంగా చెప్పుకుంటున్నారు. స్వయంగా తహశీల్దార్ ఇంత నిర్లక్ష్యానికి పూను కున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు.ఎంపీపీ బడాయి దానమ్మను వివరణ కోరగా నారాయణపురం గ్రామంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్ర మం ఉన్నట్టు ఎటువంటి సమా చారం అందలేదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధిగా ఎందుకు వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు కార్యక్రమానికి ఎందుకు తహశీ ల్దార్ పిలవలేదని పత్రిక వేదికగా నిలదీస్తున్నాం.తహశీల్దార్ వెంకటలక్ష్మిని వివరణ కోరగా పని ఒత్తిడి ఎక్కువగా ఉండడంతో మరిచి ఉన్నామని సమాధానం దాటవేసింది.

స్టేషన్ ముందు దివ్యాంగురాలు నిరసన

విశాలాంధ్ర - కోసిగి : స్థానిక పోలీస్ స్టేషన్ ముందు మంగళవారం గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతురాలైన గంగమ్మ తన అక్క కూతురుతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేసింది. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక మూడో వార్డులో నివాసం ఉంటున్న వైసీపీ నాయకుడైన భూగేని.వీరేష్ తన అక్కను మాయ మాటలు చెప్పి లోబరుచుకుని శారీరకంగా గత కొన్ని సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నాడని, పెళ్లి చేసుకుంటానని చెప్పి గర్భం దాల్చడంతో ముఖం చాటేసా డని తెలిపింది. పెళ్లి చేసుకోవాలని తనను మోసం చేయవద్దని భూగేని వీరేష్ తో అక్క తరచూ గొడవ పడటంతో వారి కుటుంబ సభ్యులంతా కలిసి దాడి చేయడం జరిగిందని, గతంలో ఆ దాడిలో గాయాలు సైతం అయ్యాయనీ ఈ విషయం చుట్టుపక్కల వారికి ఆ వార్డుల వారికి అందరికీ తెలిసిన విషయమేనని, చివరకు తన అక్కను బలవంతంగా ఇబ్బందులకు గురిచేసి క్రూరంగా దాడి చేయడం,హింసించడం వంటివి చేశారని, వారి ఇంటి ముందే పురుగుల మందు తాగి తన అక్క ఆత్మహత్యయత్నం చేసుకుందని చివరకు తన ప్రాణాలు సైతం కోల్పోయిందని దివ్యంగురాలు తెలిపింది. ఈ ఘటన జరిగి నేటికీ నెల రోజులు అయినా ఇంతవరకు వైసీపీ నాయకుడిని అదుపులో తీసుకోవడం గానీ, వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవడం లేదని గతంలో పలుమార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ సైతం తిరిగానని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన అక్క చావుకు కారణమైన వారి పేర్లు సైతం స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో నిరసనకు దిగినట్లు ఆమె తెలిపింది. పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ఈ విషయంపై ఎస్సై రాజారెడ్డికు వివరణ కోసం ఫోన్లో సంప్రదించగా ఘటన జరిగిన మాట వాస్తవమేనని భూగేని.వీరేష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని,ఆ వ్యక్తి పరారీలో ఉన్నాడని,త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి

విశాలాంధ్ర - ఆదోని టౌన్ : సావిత్రిబాయి 192వ జయంతిని పురస్కరించుకొని డిహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి హెచ్ పీ ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టి.వీరేష్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ సంఘసంస్కర్తలలో సావిత్రిబాయి పూలే ఒకరని కొనియాడారు. ఆమె దేశంలోనే తొలి ఆదర్శ ఉపాధ్యాయినియని తెలిపారు.. బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, విద్యాసాంఘిక దురాచారాలు, సతి సహగమనం, బాల్య వివాహాలు సావిత్రిబాయిని కదిలించాయని అందుకే ఎన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికీ మహిళల విద్య కోసం నిరంతరం కృషి చేశారన్నారు.కుల వ్యవస్థ నిర్మూలనకు పీడత ప్రజానికం పట్ల ఆమె మనసులో ఆలోచనలను గుర్తించిన ఆమే భర్త జ్యోతిరావు పూలే 1848లో బాలికల పాఠశాలను ప్రారంభించారు. వితంతులకు శిరోమండనం చెయ్యబోమంటూ కార్మికుల చేత 1860లో సమ్మె చేయించారన్నారు. ఇలాంటి మహనీయుల ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్, ఏఐటీయూపీ పట్టణ కార్యదర్శిఎం.ప్రకాష్,సహకార్యదర్శిఏ.విజయ్,నాయకులునరసింహులు పాల్గొని మాట్లాడారు.

విశాలాంధ్ర - హొళగుంద : జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరిపారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హెడ్మాస్టర్ మల్లికార్జున గౌడ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సురేంద్ర గౌడ మాట్లాడుతూ సావిత్రబాయి పూలే ఎన్నో అవమానాలను భరించి సంఘ వ్యతిరేకులను ఎదురొడ్డి పోరాడి మహిళలకు సముచింత స్థానంతో పాటు విద్యను బోధించిందని కొనియాడారు .విద్యార్థులు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడిచి ఆదర్శంగా నిలవాలని కోరారు .పూలే సామాజిక రుగ్మతులను తొలగించిందని బాల్య వివాహాన్ని వ్యతిరేకించి బాలికలకు విద్యా కల్పించడానికి తానే ఉపాధ్యాయులుగా విద్యను బోధించిందని అన్నారు .సమాజంలో పూలేను ఎంత ద్వేషించిన దాడి జరిపిన పట్టు వదలని విక్రమార్కుడిలా పూలే బాలికలను చదివించిందని మహిళల్లో పూలే వల్లే చైతన్యం వచ్చిందని స్పష్టం చేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత ఉద్యోగం పదవులు పొందాలని కోరారు. ఉపాధ్యాయులు రాజు నాయక్ ,మురళి ,మంజుల ,సురేంద్ర గౌడ ,మహేష్ ,హమీద్ ,దళిత సంఘం నాయకుడు దుర్గాప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కౌతాళం : స్థానిక ప్రతిభ హైస్కూల్ నందు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం కరస్పాండెంట్ సయ్యద్ దూద్ భాష మాట్లా డుతూ 19 శతాబ్దంలోనే స్త్రీ విముక్తి ఉద్యమాల ద్వారా స్త్రీలు అబలలు కాదు సభలలని వెలిగెత్తి చాటి, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే నినాదాలతో బహుజనులకు జ్ఞానబోధ చేసి విద్య యొక్క అవశ్యకతను పెంపొందించిన ఆదర్శ మహిళ మూర్తి సావిత్రి బాయి పూలే అన్నారు.ఈకార్యక్రమంలో సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, ఇంచార్జ్ ఉపాధ్యా యులు,జయలక్ష్మి, భీమేశ్, రాజు ఉపాధ్యాయులు విరుపాక్షి, పరమేష్, శిరీష, ముంతాజ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : విద్యార్థులరంగంలో నెలకొన్న టువంటి

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి లోకం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి రంగన్న తెలిపారు. మంగళవారం సీపీఐ కార్యాలయం దగ్గర ఏఐఎస్ఎఫ్ 2023 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీ కరణ వైపు మళ్ళించడానికి కుట్రపన్నుతున్నారని విద్యారంగాన్ని కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో అప్పగించడానికి నూతన జాతీ య విద్యా విధానం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని,ఈవిధానాన్ని దేశంలో అమలు పరిస్తే దాదాపు లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి తాలూకా సహాయ కార్యదర్శి మల్లికార్జున, దస్తగిరి, రవి, సురేష్, రఘు వీరేష్ పరమేష్, ఏఐటియుసి తాలూక కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : కర్నూల్‌లో ఈనెల 5న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మండల రైతు సంఘం అధ్యక్షుడు లింగంపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి రవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల, అనంతపూర్ జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల రైతుల తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతు లకు ఎకరాకు 80వేల రూపాయలు ఆర్థిక నష్టాన్ని అందచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్‌లు విడుదల

విశాలాంధ్ర - కోసిగి : స్థానికఎంపీడీవోకార్యాలయంలో మండల ఉపాధ్యాయులతో కలిసి ఎంపీపీ.పెండేకల్లు, ఈరన్న, ఎంపీడీవో,రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రో పాధ్యాయ సంఘం నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు చొరవ చూపుతూ, ఉపాధ్యాయ వర్గానికి ఎనలేని సేవలు చేసిందన్నారు. 10వ తరగతి ఫలితాలపై ఎక్కువ శ్రద్ధ చూపి మంచి ఫలి తాలు సాధించాలని తెలియజేశారు. కోసిగి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలకంఠ మాట్లాడుతూ మండల స్థాయిలోను, జిల్లా స్థాయిలోను, రాష్ట్రస్థాయిలోను "రాష్ట్రో పాధ్యాయ సంఘం" ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎల్లప్పుడు శ్రద్ధ కలిగి పని చేస్తుందన్నారు. ఎస్టియు. రాష్ట్ర కౌన్సిలర్ పి. అడివెన్న, జిల్లా కౌన్సిలర్లు యూపీ.సుధాకర్,ఎర్రిస్వామి, రామాంజులు, మండల బాధ్యులు ప్రభాకర్, సురేంద్ర, ప్రభుదాస్, ఆనందరావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విశాలాంధ్ర- హొళగుంద : కన్నడ మెయిన్ పాఠశాలలో 2023వ ఎస్టీయూ నూతన క్యాలెండర్లను హెడ్మాస్టర్ మల్లికార్జున గౌడ మంగళ వారంవిడుదల చేశారు. ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అండంగా ఉంటుందని వారి సమస్యల కోసం పోరాడుతామని ఎస్టీయూ సంఘం నాయకులు పోతురాజు కలందర్ అన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం అధ్యక్షుడు పాండురంగ, కార్యదర్శి చంద్రమౌళీశ్వర రావు,ఎస్టీ సంఘం నాయకులు ధనుంజయ,శేఖరప్ప,దొడ్డబోసప్ప, పద్మావతి, శరణప్ప, హనుమంత ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - దేవనకొండ : మండల పరిధిలోని గుండ్లకొండ జెడ్పీ

పాఠశాల విద్యార్థి యం.తేజ్‌కుమార్ జాతీయ స్థాయి బాల్ బ్యాట్‌మెంటన్ పోటీలకు ఎంపికైన్నట్లు పాఠశాల హెచ్ఎం యం.ఉచ్చీరప్ప తెలిపారు. అండర్ 14 నందు విజేతగా నిలవడంతో జాతీయ పోటీలలో ఎంపిక కావడం పాఠశాలకు హర్షించతగ్గ విషమన్నారు.విద్యార్థులలో చదువుతో పాటు ఆటలు కుడా అవసరమన్నారు. తేజ్ కుమార్ ని పాఠశాల పిఈటి హరికృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు షంషాద్, భువనేశ్వరి,ఆరుణ ,సలీం భాష, దస్తగిరి, శ్రీనివాసులు అభివనందించడం జరిగింది.

షాదీఖానా నిర్మాణం పనులు ప్రారంభం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో ముస్లింల షాదీఖానా నిర్మాణం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి చొరవతో మంగళ వారం వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. వారు మాట్లాడుతూ దాదాపు 22 సంవత్సరాలుగా ముస్లింల షాదీఖానా మొండి గోడలకే పరిమితమైందన్నారు. ముస్లింలు పెళ్లిల్లు జరుపుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ముస్లింలు మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే షాదీఖానా నిర్మాణానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. త్వరితగతిన షాదీఖానా నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా షాదీఖానాకు గ్రావెల్ వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.